శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## బిట్రగుంటలో రైల్వే ఎడిఆర్‌యం తనిఖీలు



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో డివిజినల్ అడిషినల్ మేనేజర్ శ్రీకాంత్ మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఆయన రైల్వే స్టేషన్‌లోని క్రూకంట్రోల్ కార్యాలయం, క్రూ లాబింగ్ కార్యాలయంతో పాటు వివిధ కార్యాలయాలలో తనిఖీలు చేపట్టి ఉద్యోగుల పనితీరుపై ఆరా తీశారు. అనంతరం వివిధ సెక్షన్ల ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సేఫ్టీ సెమినార్‌లో పాల్గొన్నారు. ఇటీవల ఒడిస్సా వద్ద కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ఘోర ప్రమాదానికి గురికావడం, దాని వైఫల్యాలు ఉదహరిస్తూ సిగ్నలింగ్ వ్యవస్థలో సిబ్బంది అప్రమత్తంగా వుండాలని పలు సూచనలు చేశారు.

## బాక్సింగ్ క్రీడాకారులకు అభినందన



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త–విద్య** విజయవాడలో ఇటీవల నిర్వహించిన రాష్ట్రస్థాయి అండర్–17బాక్సింగ్ బాల బాలికల పోటీల్లో నెలూరు జిల్లా జట్టు క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చూపించి సత్తా చాటారు. 66–70 కేజీల విభాగంలో ఎస్‌కె.అబ్దుల్ రియాజ్ సిల్వర్, 80కేజీల విభాగంలో డి.సుబాష్ బ్రాంజ్, 57–60 కేజీల విభాగంలో జి.వైజయంతి సిల్వర్ పతకాన్ని సాధించి ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా పతకాలు సాదించిన క్రీడాకారులను జిల్లా క్రీడాప్రాదికారసంస్థ సిఈఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ సభ్యులు సుదీర్ కుమార్, జిల్లా క్రీడాప్రాధికారసంస్థ బాక్సింగ్ కోచ్ విశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ




**మర్రిపాడు, జూన్ 13 ప్రభాతవార్త:** మర్రిపాడు మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సమస్యలను గుర్తించే విధంగా ప్రత్యేకంగా ఓ వ్యవస్థను తీసుకువచ్చామని దీని ద్వారా ముఖ్యంగా రెవెన్యూ , గృహ నిర్మాణాలపై దృష్టిసారిస్తున్నామన్నారు. గత ఆరు నెలలుగా రెవెన్యూ, హౌసింగ్‌పై ప్రజలు ఎక్కువ సమస్యలను తమ దృష్టికి తెచ్చారని, చుక్కల భూముల సమస్య పరిష్కారంపై జిఓ విడుదల కావడంతో 80శాతం మేర సమస్యలు పరిష్కారమయ్యాయన్నారు. సమస్యలు తీరిన రైతులకు పాస్‌పుస్తకాలు మంజూరు చేస్తారన్నారు. రానున్న 45రోజుల్లో గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు వాలంటీర్ల సహకారంతో రెవెన్యూ అధికారులు ప్రతి ఇంటికి వెళ్ళి తెలుసుకొని నివేదికను జులై 15లోగా సమరి ్పస్తారన్నారు. హైలెవల్ కెనాల్ పనుల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళామని మూడు నెలల్లో ఆ సమస్య ను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చెప్పారన్నారు. సాదాబైనామా సమస్యలను కూడా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మండలాధ్యక్షురాలు గంగవరపు లక్ష్మీ శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ మండలంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. గ్రామాల్లో ఉన్న రెవెన్యూ సమస్యలను , గ్రామాల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలన్నారు. వేసవికాలం కావడంతో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలన్నారు. ఈసమావేశంలో తహసిల్దార్ ఆనందరావ్, ఇన్‌చార్జ్ ఎంపిడిఓ మస్తాన్‌ఖాన్, భీమవరం సొసైటీ అధ్యక్షుడు సోమల మాధవరెడ్డి, మండల స్థాయి అధికారులు, మండల పరిధిలోని ఎంపిటిసిసభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## అడ్డూ అదుపులేని ప్రతాప్‌కుమార్‌రెడ్డి దోపిడీ

**నెల్లూరు జూన్ 13, ప్రభాతవార్త–వైద్యం** వైసీపీ కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే రామిరెడ్డి.ప్రతాప్‌కుమార్‌రెడ్డి దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోతోందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు గుండ్లపల్లి.భరత్‌కుమార్, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి.సురేష్‌రెడ్డిలు ధ్వజమెత్తారు. మంగళవారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో భరత్‌కుమార్ కావలి ఎమ్మెల్యేపై తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రతాప్ చేసిన అవినీతిపై విచారణ చేయాలని గవర్నర్‌ని కలవడం జరిగిందన్నారు. తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదంటూ ప్రతాప్‌కుమార్‌రెడ్డి గతంలో అనడం జరిగిందని, అదే తరుణంలో సుకుమార్‌రెడ్డిని వైసీపీ నుండి తొలగించడం జరిగిందన్నారు. అంతటితో దోపిడీ అగలేదన్నారు. అవినీతిలో ఎమ్మెల్యే ఉన్నాడు కాబట్టే సుకుమార్‌తో దోపిడీ అగలేదన్నారు. అవినీతికి పాల్పడలేదంటే కావలిలోని కలుగోలమ్మ గుడిలో ప్రమాణాం చేయాలని ఎమ్మెల్యేకి సవాల్ విసిరారు. ప్రతాప్‌కుమార్ కావలిలో పెద్ద భవంతిని నిర్మించుకున్నాడని, నిర్మాణానికి కొన్న భూమి డాక్యుమెంట్లో 60సెంట్లు, మరో డాక్యుమెంట్లో 32సెంట్లు కొనుగోలు చేశాడని, దాని ముందు ఉన్నది ప్రభుత్వ స్థలమని, అది అమ్మక నిషేధిత స్థలాన్ని రషీదు దగ్గర అతితక్కువ ధరకి కొని డాక్యుమెంటు 276, 32సెంట్లు కూడా డాక్యుమెంటు సృష్టించి 276 వీటి కోసం ఒక డూప్లికేటు డాక్యుమెంటు 759 సృష్టించి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేసిన ఘనత ఎమ్మెల్యేదని ఆయన వివరించారు. 150 అంకణాల అనాధికార భూమిని విజయ బ్యాంకులో తాకట్టుపెట్టి రుణాలను పొంది ప్రభుత్వాని, ప్రజలు, బ్యాంకును సైతం మోసం చేసేంది నిజం కాదాని ప్రశ్నించారు. అందుకు సంబంధించిన పత్రాలు తనవద్ద ఉన్నాయని పేర్కొన్నారు. ఆయన ఆక్రమించిన ఆ భూమి విలువ సుమారు రూ.15కోట్ల 30లక్షలన్నారు. ఆయన ఇంటి ప్రహరీలోపు సర్వేనంబరు 821–2లో కాలువ ఏడుసెంట్లు, సర్వేనంబరు 831–3కాలువ 11సెంట్లు, 821–4లో కాలువ 15సెంట్లు ఒక చిన్న కాలువని పక్కకి మళ్ళించి దాదాపు అంకణం రూ.3లక్షలు విలువ చేసే రూ.20కోట్ల పైచిలుకు భూమిని ఆక్రమించేశాడని, అదే ఆ ఇంటి పేదవాడ నిర్మించుకుంటే వెంటనే ప్రభుత్వాధికారులు పడగొట్టారాని కలెక్టర్‌ని ప్రశ్నించారు. నిషేధిత స్థలం సర్వేనంబరు 82–1, 1బి అని ఇది ఒకసారి కలెక్టర్ పరిశీలించుకోవచ్చన్నారు. ఎమ్మార్వోని మేనేజ్ చేసి ఆ డాక్యుమెంటునే లేకుండా ఎమ్మెల్యే చేశాడన్నారు. జర్నలిస్టులకు ఇచ్చే స్థలాలను సైతం ఆక్రమించుకోమని చెప్పిన నాయకుడు ఎమ్మెల్యే అన్నారు. కావలిలో బీజేపీ ఎమ్మెల్యే అవినీతిపై బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి.ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంపై గతంలో అమిత్‌షా, జెపి.నడ్డాలు ఏపీ అవినీతిలో రెండోస్థానంలో ఉందని వారు అన్నారని పేర్కొన్నారు. రైతుల ఆత్మహత్యల్లో మూడోస్థానంలో ఉందన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఉచిత బియ్యం 80కోట్లమందికి అందిస్తోందని, బియ్యం బస్తాలపై జగన్ ఫోటో పెట్టుకుని రాష్ట్రం ఇస్తున్నట్లు చెప్పుకోవడం మోదీని విస్మరించడం దారుణమని, అవి పూర్తిగా కేంద్రం నిధులని, కనీసం 20శాతం కూడా రాష్ట్రానివి లేవని కర్నాటి వెల్లడించారు. గత 10ఏళ్ళ యుపిఏ ప్రభుత్వ సమయంలో రాష్ట్రానికి వచ్చిన గ్రాంటిన్‌ఎయిడ్, డెవల్యూషన్ ఆఫ్ ఫండ్స్ రూ.78వేలకోట్లు వచ్చాయని, ఈ 9ఏళ్ళ ఎన్‌డిఏ కాలంలో రూ.2 కోట్ల 79 నిధులను రాష్ట్రానికి ఇవ్వడం జరిగిందని అమిత్‌షా, జెపి.నడ్డాలు అడిగారు. దానికి సమాధానం చెప్పడంలేదని జగన్ ప్రభుత్వాన్ని ఆంజనేయరెడ్డి విమర్శించారు. కర్నూలు, కడప, భోగాపురాలల్లో సైతం ఏయిర్‌పోర్టులను కేంద్ర ప్రభుత్వమే పునరుద్ధరించడం జరిగిందని చెప్పడంలో అతిశయోక్తి లేదన్నారు.

ఆంధ్రప్రదేశ్ చరిత్రలో అత్యంత దమోస్ట్ కరెప్టెడ్ గవర్నమెంటు వైసీపీ ప్రభుత్వమేనని నడ్డా చెప్పడం వాస్తవమేనని కర్నాటి వక్కాణించారు. ఈ సమావేశంలో నాయకులు కాకు.విజయలక్ష్మి, మిడతల.రమేష్, మొగరాల.సురేష్, యర్రబోలు.రాజేష్, గుత్తా.అశోక్‌నాయుడు, కందికట్ల.రాజేశ్వరమ్మ, బట్టె.శ్రీనివాసులు, చాచ్చల.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సెబ్ అధికారుల దాడులు

**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** పేకాట స్థావరంపై కావలి స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలో చెరువు సమీపంలోని చెట్ల మధ్య పేకాట స్థావరంపై కావలి సెబ్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు, సిబ్బంది చేసిన దాడుల్లో గౌరవరంకు చెందిన ఏడు మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద వున్న 10 వేల 120 రూపాయలు నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక మోటార్‌బైక్, మూడు సెట్ల పేక ముక్కలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో పేకాటరాయుళ్లను అప్పగించినట్లు సెబ్ సిఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ దాడుల్లో సెబ్ సిఐతో పాటు ఎస్ఐ డి.శ్రీధర్, కానిస్టేబుళ్లు కె.శ్రీధర్, గురవయ్య, ప్రభాకర్, రాఘవరావులు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు ఘనస్వాగతం పలికిన నాయకులు





**మర్రిపాడు, ఆత్మకూరు, జూన్13ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర రాయలసీమ జిల్లాల్లో పూర్తి చేసుకొని మంగళవారం సాయంత్రం నెల్లూరుజిల్లా సరిహద్దు ప్రాంతానికి చేరుకుంది. సాయంత్రం 6.20గంటలకు నెల్లూరు జిల్లాలో ఈయాత్ర రంగప్రవేశం చేసింది. మాజీ మంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు వేలాదిమంది తరలివచ్చి లోకేష్‌కు ఘనస్వాగతం పలికారు. జిల్లా సరిహద్దు ప్రాంతం నుంచి ఆయన కాలినడకన కదిరినాయుడుపల్లి గ్రామం మీదుగా పడమటినాయుడుపల్లి పంచాయతీలోని అనంతపురం ఎస్సీకాలనీ వద్ద ఏర్పాటు చేసిన రాత్రి విడిది శిబిరానికి చేరుకున్నారు. పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ కు తెలుగుదేశం శ్రేణులు కేరింతలు కొడుతూ ఆయన వెంట నడిచారు. సరిహద్దు ప్రాంతం నుంచి క్యాంప్ శిబిరం వరకు పచ్చ జెండాలు రెపరెపలాడాయి. ఎటుచూసినా జనసందోహం కన్పించింది. జిల్లా టిడిపి అగ్రనాయకులు తరలివచ్చి లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు. టిడిపి జాతీయ కార్యదర్శి బీదా రవిచంద్ర, జిల్లా టిడిపి చెందిన మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, పొంగూరు నారాయణ, పరసారత్నం, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి, బొల్లినేని రామారావు, కురుగొండ్ల రామకృష్ణ, నెలవల సుబ్రహ్మణ్యం, కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి నాయకులు గూటూరు మురళీకన్నబాబు, ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు పుట్టం బ్రహ్మానందరెడ్డి, మర్రిపాడు మండల టిడిపి నాయకులు ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, శాఖమూరి నారాయణ, మాజీ ఎంపిపి కటారి రమణయ్య యాదవ్, డి.వెంకటేశ్వరరావ్ తదితరులు స్వాగతం పలికారు. యువగళం పాదయాత్ర నిర్వహణ బాధ్యత మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి టిడిపి అప్పగించింది. దీంతో ఆయన అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నియోజకవర్గం నుంచి నాయకులను సమన్వయం చేసుకొని వేలాదిగా జనాలను భారీగా సమీకరించారు. మొత్తంగా తొలిరోజు లోకేష్ పాదయాత్రకు మర్రిపాడు మండలంలో అనూహ్యమైన స్పందన కనిపించింది.

## ముగిసిన బాడ్మింటన్ సమ్మర్ కోచింగ్ క్యాంపు



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త–విద్య** గత 30రోజులుగా నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉచిత వేసవి బాడ్మింటన్ కోచింగ్ శిక్షణా శిబిరం ముగింపు కార ్యక్రమం మంగళవారం ఏసీస్టేడియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు దూడలసుధాకర్ పాల్గొని క్యాంపులో ఉత్తమ ప్రతిభ కనపరిచిన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు క్రీడలు చదువుకు అడ ్డం కావని, క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్ ఉందన్నారు. అందరూ క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాప్రాదికారసంస్థ చీఫ్‌కోచ్ ఆర్‌కె.యతిరాజ్, అసోసియేషన్ కార్యదర్శి ఎన్. వెంకటేశ్వర్లు, వరప్రసాద , కోచ్ గోవాడ

# సచివాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్



**అల్లూరు, జూన్ 13 ప్రభాతవార్త** అల్లూరు మండల పరిధిలోని బీరంగుంట సచివాలయాన్ని మంగళవారం రిజిస్ట్రేషన్లపై అవగాహన కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్ పరిశీలించారు.

ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ బాలాంజనేయులు, అల్లూరు సబ్ రిజిస్ట్రార్ లక్ష్మిప్రసన్న, తహశీల్దార్ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బందితో జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వెబ్‌ల్యాండ్‌లోని రైతుల భూములు రిజిస్ట్రేషన్లు చేసేందుకు సచివాలయ పరిధిలోని రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. సచివాలయ సిబ్బంది సైతం రిజిస్ట్రేషన్లు చేసేందుకు స్థానిక ప్రజలకు, రైతులకు అందుబాటులో వుండాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది రిజిస్ట్రేషన్లపై ఎటువంటి సందేహాలు వున్నా అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో సిబ్బందిని కలిసి అవగాహన కల్గించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో విఆర్వో పుల్లారావు, సచివాలయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# టిడిపి జోష్ పెరిగింది : సోమిరెడ్డి



**సంగం జూన్ 13 ప్రభాతవార్త** యువగళం పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తుండగా టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌బాబు యవగళం పాదయాత్రకు స్వాగతం చెప్పేందుకు సంగం మండలం నుండి టిడిపి నాయకులు పెద్దఎత్తున బయలు దేరారు. యువగళం పాదయాత్రకు వెళుతు చెక్‌పోస్టు సెంటర్ వద్ద ఉన్న టిడిపి నాయకులతో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి,సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కొద్ది సేపు ముచ్చటించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతు రాయలసీమలో లోకేష్ బాబు పాదయాత్ర ద్విగిజయంగా పూర్తి అయిందని అన్నారు. రాయలసీమలో టిడిపి ఎమ్మేల్యేలు ముగ్గురు మాత్రమే ఉన్నారు ఎలా పాదయాత్ర చేస్తారో చూదా ్దం అన్న మంత్రులకు,ఎమ్మేల్యేలకు నారాలోకేష్‌బాబు చుక్కలు చూపించాడని ఆయన విమర్శించారు. అనంతరం టిడిపినాయకులు గుళ్లపల్లి శ్రీనివాస్‌యాదవ్,బాణా శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతు మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరు నియోజకవర్గం ఇన్‌చార్జిగా రావడం శుభపరిణామం అని అన్నారు.అలాగే రానున్న ఎన్నికలలో టిడిపి గెలుపు ఖాయమైందని వారు ధీమా వ్యక్తం చేశారు. సంగం నుండి పెద్దఎత్తున నాయకులు యువగళం పాదయాత్రకు తరలి వెళ్లారు. మండల పార్టీ అద్యక్షులు గుండ్ల పల్లి శ్రీనివాస్‌యాదవ్,బాణా శ్రీనివాసులురెడ్డి, కోటు రమణారెడ్డి, శ్రీనివాసులునాయుడు,మాజీ సర్పంచ్ కండిబోయిన శేషయ్య, ఉక్కాల శ్రీనివాసులు, మానికల కృష్ణమూర్తి, ఆత ్మకూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు మంజుల, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఘనంగా వెంగమాంబ బ్రహ్మోత్సవాలు





**వరికుంటపాడు,జూన్13,ప్రభాతవార్తః** నర్రవాడలో వెలసివున్న వెంగమాంబ పేరంటాళ్ళ బ్రహ్మోత్స వాలు ఘనంగ సాగుతున్నాయి.అమ్మవారి దర్శనంకోసం వివిద ప్రాంతాలనుండి భక్తులు పోటెత్తుతున్నారు.బ్రహ్మోత్స వాలలో భాగం మూడవరోజు మంగళవారం ప్రత్యేకంగ అలంకరించిన వాహనంపై వెంగమాంబ గురవయ్యనాయుడు దంపతుల గ్రామోత్స వం నిర్వహించారు.వెంగమాంబ అత్తవారింటినుంచి సాంప్రదాయబద్ధగ సారెలు తీసుకొచ్చారు.అమ్మవారి పుట్టినిల్లయిన వడ్డిపాళెంనుంచి ప్రారంభమైన గ్రామోత్స వం గుదేవారిపాళెం ఉలవవారిపాళెం మీదుగ ఆలయానికి చేరుకుంది.వెంగమాంబను దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూల లనుంచేకాక తెలంగాణ,కర్నాటక రాష్ట్రాలనుంచికూడ భక్తులు తరలివస్తున్నారు. అమ్మవారిని దర్శించుకున్న మెట్టుకూరి...కోరిన కోర్కెలుతీర్చే నర్రవాడ వెంగమాంబ అమ్మవారిని రాష్ట్ర పోలీస్‌హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డి సతీసమేతంగా దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.అమ్మవారి ఆలయ పరిసరాలను కలియతిరిగి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ ఏర్పాట్లను చేయాలని అధికారులకు సూచించారు.నేడు కళ్యాణం, ప్రధానోత్స వం... వెంగమాంబ బ్రహ్మోత్స వాలలో భాగంగ బుదవారం నాల్గవరోజు వెంగమాంబ దంపతుల కళ్యాణం ప్రధానోత్స వం జరుగుతుంది. ఈకళ్యాణాన్ని వీక్షించేందుకు భక్తజన సందోహం తరలిరానుంది.బ్రహ్మోత్స వాలలో ప్రదాన రోజులైన బుధ,గురువారాలలో బారీసంఖ్యలో భక్తులు తరలిరానుండడంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ ఉదయగిరి సి.ఐ గిరిబాబు,దుత్తలూరు ఎస్.ఐ ప్రభాకర్ ఆద్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటుచేస్తున్నారు.

## యువగళానికి విశేష ఆదరణ



**బుచ్చి జూన్ 13 ప్రభాతవార్త:** 4 వందల రోజులు 4 వేల కిలోమీటర్లు పాదయాత్ర తలపెట్టిన గొప్పనాయకులు నారాలోకేష్ అని కోవూరు నియోజకవర్గం ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ప్రశంసించారు.నారాలోకేష్ పాదయాత్ర జిల్లాలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఆయనను స్వాగతించేందుకు నియోజకవర్గం నాయకులతో బయలు దేరిన ఆయన బుచ్చిరెడ్డిపాళెంలో కార్లుకు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతు జనవరి నుండి కుప్పంలో ప్రారంబించి ఎండనక,వాననక లెక్క చేయకుండా పాయాత్ర చేస్తుప్రజల కష్ట సుఖలు తెలుసుకుంటున్నారని అన్నారు.నెల్లూరు జిల్లాలో రాయలసీమకు మించిన స్పందన లభిస్తుందని అన్నారు.నెల్లూరు జిల్లా వైసిపి కంచుకోట అని బ్రమపడుతున్న నాయకులకు త్వరలోనే తెలుస్తుందని టిడిపి పది సీట్లు కైవశం చేసుకుంటుందని అన్నారు.రానున్న రోజులలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు.ఈకార్యక్రమంలో పార్లమెంటరీ అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య, జిల్లా రైతు విభాగం నాయకులు నెల్లూరు దయాకర్‌రెడ్డి,మండల పార్టీ అద్యక్షులు ఎం.వి శేషయ్య,బత్తల హరికృష్ణా, కోవూరు మండలాద్యక్షులు మల్లారెడ్డి, సుబ్బారెడ్డి, విడవలూరు నాయకులు చైతన్య, మదన్,ఇందుకూరుపేట నాయకులు వీరేంద్రచౌదరి, కొడవలూరు నాయకులు అమరేంద్రరెడ్డి,బుచ్చి నాయకులు వింజం రామానాయుడు,బండ్ల కొండయ్య,జూగుంట పురుషోత్తమ్, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్, ఇమ్మడి శెట్టి సుబ్బారావు,దశరద్,మహేష్‌నాయుడు,నియోజకవర్గం దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్, రేబాల కోటి,పలువురు టిడిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ జిల్లా సూపరిండెంట్‌ని కలిసిన జెవివి నేతలు



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త:** కావలి హెడ్ పోస్టాఫీసు కార్యాలయంలో పోస్టల్ జిల్లా సూపరింటెండెంట్‌ను మంగళవారం కావలి జనవిజ్ఞాన వేదిక శాఖ(జెవివి) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హర్‌నాథ్, జాన్, యం.రమణయ్య, తుమ్మల పెంచలయ్యలు మాట్లాడారు. కావలి పట్టణ కచ్చేరిమిట్ట పోస్టాఫీసు నందు బాలకృష్ణారెడ్డినగర్, వెంగళరావునగర్, ఇందిరానగర్, తుఫాన్‌నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు లావాదేవీలు జరుపుకు నేవారన్నారు. అయితే ఈ కచ్చేరిమిట్ట పోస్టాఫీసును కావలి హెడ్ పోస్టాఫీసులో విలీనం చేశారన్నారు. దీంతో ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు హెడ్ పోస్టాఫీసుకు రావాలంటే కష్టతరమైందన్నారు. చిన్నచిన్న పనులు చేసుకునే పేద ప్రజలు ఇంతదూరం రావాలంటే ఒకపూట పడుతుందన్నారు. అందుచేత వెంటనే కచ్చేరిమిట్టలో పోస్టాఫీసును పునఃప్రారంభించాలని కోరారు.

## కావలి జనసేన వార్డుల అధ్యక్షుల నియామకం

**కావలి, జూన్ 13 ప్రభాతవార్త:** కావలి పట్టణంలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు మున్సిపాల్టీ పరిధిలోని 40 వార్డులకు జనసేన వార్డు అధ్యక్షుల నియామక కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ తెలిపారు. మంగళవారం పలు వార్డుల అధ్యక్షులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలో పట్టణంలోని మిగిలిన వార్డులకు కూడా అధ్యక్షులను, వార్డు కమిటీ, బూత్ ఇన్‌చార్జులను కూడా నియమించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు పొబ్బా సాయివిఠల్ పాల్గొన్నారు.

## భవననిర్మాణ సంక్షేమబోర్డును పునరుద్దరించాలి



**నెల్లూరు,జూన్13 ప్రభాతవార్త-విద్య:** భవననిర్మాణ సంక్షేమ బోర్డును తక్షణం పునరుద్దరించి , కార్మికులకు సంక్షేమ పదకాలు అందేలా చేయ్యాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదిర్శ షేక్.ముక్తియార్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక సిపిఐ జిల్లా ప్రధానకార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో భవన నిర్మాణ కారి ్మకుల జీవితాలు దర్భురంగా తయారైయ్యాయని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అసమర్ధ పాలనే ఇందుకు కారణమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 32వలే మంది నిర్మాణ రంగ కార్మికుల క్లైమ్స్ పెడింగ్‌లో ఉన్నాయన్నారు. కార్మికుల సంక్షేమ నిధులను దఫాలు వారీగా 16వేల్లకోట్ల రూపాయలను వాడుకుని కారి ్మకులను నిలువునా దోపిడీ చేసిందని ఆరోపించారు. తమ సమస్యల సాధన కోసం ఈనెల 20న విజయవాడలో నిర్వహించన తలపెట్టిన మహాధర్నాలు అందరూ పాల్గొని విజయవంతం చేయ్యాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.లీలామోహన్, సుబ్బరాయుడు, ఆదినారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధులకు పుస్తకాలు,పెన్నులు పంపిణీ



ఉలవపాడు,జూన్13,ప్రభాతవార్త 2023-24 విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ఉలవపాడు మండలంలోని చాకిచర్ల గ్రామ శ్రీశ్రీనగర్‌లో అంబేద్కర్ స్టడీ సెంటర్‌లో ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం విద్యాబుద్ధులు నేర్చుకుంటున్నటువంటి 60మంది విద్యార్ధులకు,దాసరి రమేష్(జగన్) వారి సహకారంతో విద్యార్థులందరికీ పుస్తకాలు,పెన్నులు,జామెంట్రీలు బాక్స్‌లు 10వ తరగతి పాస్ అయిన విద్యార్ధులకు వాచీలు బహుమతి ప్రదానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు సుదర్శి హరికృష్ణ,ఉపాధ్యక్షులు సుదర్శి మల్లికార్జున,ప్రధాన కార్యదర్శి జూటూరి రాంబాబు,సహాయ కార్యదర్శి దాసరి సతీష్‌కుమార్,ట్రెజరర్ తొటితోటి వినోద్‌కుమార్, గ్రామపెద్దలు సుదర్శి వెంకటేశ్వర్లు,గుంటి బాలమురళి,సుదర్శి వెంకటరమణయ్య,చెన్నయ్య,స్థానిక పాస్టర్ యేసురత్నం,గ్రామస్తులు విద్యార్ధులు పాల్గొని రమేష్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు సుదర్శి భాస్కరరావు నిర్వహించడం జరిగింది.

## రాపూరు ఇన్‌చార్జ్ మండల అభివృద్ధి అధికారిగా అప్పాజీ

**రాపూరు,జూన్13ప్రభాతవార్త:** రాపూరు మండల ఇన్‌చార్జ్ అభివృద్ది అధికారిగా కలువాయి యంపీడీఓ అప్పాజిని నియమించినట్లు యంపీడీఓ కార్యలయ సిబ్బంది తెలిపారు. ఇక్కడ ఇన్‌చార్జ్ యంపీడీఓగా వున్న వీర్రాజు సాధరణ బదిలీలలో బాగంగా ప్రకాశం జిల్లాకు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఆప్పాజిని ఇన్‌చార్జ్ యంపీడీఓగా నియమించారు.

# 6 సంవత్సరాల లోపు పిల్లలందరికి బర్త్,ఆధార్ తప్పని సరి



**రాపూరు,జూన్13ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలోని 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలందరికి తప్పని సరిగా బర్త్,ఆధార్ కార్డులు తప్పని సరిగా చేయించాలని డిఎల్‌డిఓ వసుమతి తెలిపారు. మంగళవారం రాపూరు మండల పరిషత్ సమావేశ మందిరంలో ఐసిడిఎస్ సిబ్బంది, వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, మహిళా పోలీసులతో ఆమె సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుదవారం సాయంత్రం లోపు వైఎస్ఆర్ భీమా, ఆయుస్మాన్ భవతి కార్యక్రమాలకు సంబందించి ఆదార్ సీడింగ్ పూర్తి చేయాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాలలో వున్న చిన్నారులలో బర్త్ సర్టిపికేట్ లేని వారిని ఆధార్ కార్డు లేని వారిని గుర్తించి వారందరికి బర్త్ సర్టిపికేట్‌లు, ఆదార్ కార్డులు శనివారంలోపు చేయించాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నిర్దేసించిన వివిద అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో వేపినాపి పిహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సూర్య ధర్మేంద్ర,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు,మహిళా పోలీసులు,సచివాలయ సిబ్బంది,ఆరోగ్య కార్యకర్తలు, తదితరులున్నారు.

# ఆదుపుతప్పి తెలుగుగంగ కాలువలోకి దూసుకెల్లిన ఆటో..మహిళ మృతి



**రాపూరు,జూన్13ప్రభాతవార్త:** తెలుగుగంగ కాలువపై వస్తున్న టాటా ఏస్ ట్రక్కు ఆటో ఆదుపుతప్పి కలువలోకి దుసూకెళ్ళడంతో మహిళ మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి రాపూరు మండలంలో జరిగింది. సైదాపురం మండలం కలిచేడు గ్రామానికి చెంది మస్తాన్,మీరాభీలు భార్యభర్తలు ఈ క్రమంలో వారు సోమవారం రాత్రి డక్కిలి మండలంలోని దేవుని వెల్లంపల్లిలో దైవదర్శనం చేసుకోని మాద వయ్యపాళెం వద్ద వున్న తెలుగుగంగ కాలువపై నుండి ఆటోలో తిరిగి కలిచేడు వెలుతుండగా జోరేపల్లి సమీపంలో కాలువపై ఎదురుగా వాహనం రావడంతో ఆటో ఆధుపుతప్పి కాలువలోకి దూసెకెల్లింది. ఈ క్రమంలో మస్తాన్ రోడ్డు మీదపడిపోగా ఆయన భార్య మీరాబీ(38) ఆటోతో పాటు కాలువలో పడిపోయింది. విషయం తెలుసుకున్న రాపూరు సిఐ కోటేశ్వర రావు, ఎస్ఐ రంగనాధ్ గౌడ్‌లు సంఘటనా స్థలానికి చేరుకోని గాలింపు చర్యలు చేపట్టారు.అయితే నీటి ప్రవాహం ఎక్కువగా వుండటంతో పాటు రాత్రి చికటి పడి పోవడంతో గాలింపు చర్యలకు ఆటంకం ఏర్పడింది. దీంతో మంగళవారం ఉదయం ఆగ్నిమాపక సబ్బంది సహాయంతో కాలువలో గాలింపు చర్యలు చేపట్టి, కాలువలో వున్న ఆటోను మీరాభీ మృతదేహాన్ని బయటకు తీసారు. ఈ మేరకు కేసు నమొదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంగనాధ్ గౌడ్ తెలిపారు.

# మందుబాబులకు అడ్డాగా కుమ్మరిపల్లిరోడ్డు



కలువాయి జూన్ 13ప్రభాతవార్త కలువాయి పంచాయితీ పరిలో ఉండే కుమ్మరిపల్లి రోడ్డు మందు బాబుల అడ్డాగా మరిందని ఈ సంఘటనపై చర్యలు చేపట్టాలని ఎస్ఐ మహేంద్రకు మండల జనసేన పార్టీనాయకులు వినతిపత్రం అందజేశారు. కుమ్మరిపల్లి గ్రామంలోకి వెల్లే రహదారి వెంట సాయింత్రం అయితే మందుబాబులకు ఆశ్ర అవుతుందని గాజు సీసాలతో దారిలో పాదచారులకు ఇబ్బంది కలుగుతుందని జనసేన పార్టీనాయకులు తెలిపారు. కొంత కాలం నుండి ఈప్రక్రియ కొనసాగుతుండగా గ్రామస్తులు యువకులు జనసేన పార్టీ దృష్టికి తీసుకొని రావడంతో పార్టీ అద్యక్షులు మనోహర్ ఆద్వర్యంలో సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. అదే విధంగా కోళ్ళు వ్యర్ధాలు,తాగిపడవేసిన కొబ్బరికాయలు,చెత్తా చెదారాలు ఆప్రాంతంలో వేయడంతో అనేక సమస్యలు ఎదుర్కుంటున్నట్లు గ్రామస్తులు తెలిపారు.గ్రామానికి కనీసం రోడ్డు వసతి లేకపోవడంతో నానా ఇబ్బందులు పడుతున్నామని ఈ విషయం పై అదికారులు స్పందించాలని గ్రామస్తులు రోడ్డుపై నిరసన తెలిపారు.ఈకార్యక్రమంలోనాయకులు, పువ్వాడి నరేష్ ,భువన్,పసుపులేటి శ్రీహరి, ప్రవల్లిక,గణేష్, అశోక్ గంగాదర్ తదితరులు పాల్గోన్నారు.

# ఇర్లపాడులో గడపగడపకు మన ప్రభుత్వం



**మర్రిపాడు, జూన్ 13ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం ఇర్లపాడులో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 25సంవత్సరాలుగా టిడిపి ఎప్పుడూ విజయం సాధించలేదని, అలా మూలనపడిన పార్టీలో చేరి ప్రజలందరిని ఇలా డబ్బులతో మభ్యపెట్టి ఏమేరకు రాజకీయాలు చేస్తారో అర్థం కావడం లేదన్నారు. ప్రశాంతమైన ఆత్మకూరు నియోజకవర్గంలో వర్గపోరుకు ఆజ్యంపోసింది మీరేనని, పార్టీలు మారి మీతో ఉన్నవారిని కొత్తగా వెళ్ళిన పార్టీలోని వారి మధ్య చుచ్చు పెడుతున్నారని ఇదంతా మంచి పద్ధతి కాదన్నారు. అభివృద్ధి అంటే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న శాశ్వత అభివృద్ధి అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ మస్తాన్‌ఖాన్, మండల వైసిపి కన్వీనర్ బొర్రా ఉబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులునాయుడు, జెజిఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, బూదవాడ మాజీ సర్పంచ్ లక్ష్మీరెడ్డి, ఇర్లపాడు ఎంపిటిసి సభ్యులు అబ్దుల్లా, పెగళ్ళపాడు సర్పంచ్ ప్రణతి శ్రీనివాస్, కె.జయరామిరెడ్డి , బ్రాహ్మణపల్లి మాజీ సరపంచ్ కె.అమర్‌నాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చినగరపాలక పంచాయితీలో రీసర్వే ప్రారంభం



బుచ్చి జూన్ 13 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీలో డ్రోన్ భూరీ సర్వే కార్యక్రమాన్ని నగరపాలక చైర్మన్ మోర్ల సు ప్రజ ప్రారంభించారు.ఈకార్యక్రమంలో కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి,కౌన్సిలర్లు షేక్ షకిలాబేగం,బెల్లం మ ల్లారెడ్డి ఈకార్యక్రమంలో పాల్గోన్నారు.ఈ సంద˘ర్బంగా కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతు డ్రోన్ లతో జరిగే రీ సర్వే వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగం ఉంటుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిఫల్ సిబ్బంది పాల్గోన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయికి వైట్ బోర్డు ఏర్పాటు



బుచ్చి జూన్ 13 ప్రభాతవార్తపవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి ఆలయం ముందు మండపం పైన ప్రముఖ వస్త్ర సంస్ధ అయిన సిఎంఆర్ షాపింగ్‌మాల్ నెల్లూరు వారు తెలుపు సైన్ బోర్డును ఏర్పటు చేశారు.ఈ సందర్భంగా దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు దంపతులు సంస్ధ నిర్వాహకులకు శ్రీవార్ల దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శ్రీవార్లకు శేషవస్త్రములు అందజేశారు.

# గృహనిర్మాణాలను వేగవంతం చేయాలి

**నెల్లూరు కార్పొరేషన్,జూన్13,ప్రభాతవార్త** జిల్లాలో పట్టణ ప్రాంతాల లేఅవుట్‌లో జరుగుతున్న పేదల గృహాల నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ యం.హరినారాయణన్ మున్సిపల్ కమిషనర్లను,హౌసింగ్ ఇంజనీర్లను ఆదేశించారు.పట్టణ ప్రాంతాల్లో పేదలకోసం నిర్మిస్తున్న ఇళ్ల నిర్మాణ ప్రగతిపై కలెక్టర్ సోమవారం సాయంత్రం శంకరన్ హాల్లో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాధ్‌తో కలిసి సమీక్ష చేశారు.ఈ సమీక్షలో కలె క్టర్ మా ట్లాడుతూ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లతో చర్చించి ఎక్కువమంది మేస్త్రీలు కూలీలు పనులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.మీ పరిధిలో కాంట్రాక్టర్లు స్పందించకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు.లబ్ధిదారులకు రుణాలు మంజూరయ్యే విధంగా చూడాలని మెప్మా అధికారులను ఆదేశించారు.ఆత్మకూరు,కావలి మున్సిపాలిటీల పరిధిలో గృహనిర్మాణ ప్రగతి తక్కువగా ఉండటంతో సంబంధిత అధికారులను కలెక్టర్ గట్టిగా నిలదీశారు.కాంట్రాక్టర్ల సక్రమంగా పనులు చేయకపోవడం వల్ల ప్రగతి తక్కువగా ఉందని తెలపగా పేదల ఇళ్ల కాంట్రాక్ట్ తీసుకుని అవి ప్రారంభించకపోయినా,మధ్యలో నిలిపేసినా అలాంటి కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని హౌసింగ్,మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఇళ్ల నిర్మాణాలను సక్రమంగా చేపట్టకపోతే కాంట్రాక్ట్ నుండి వారిని డీలింగ్ చేయాలని చెప్పారు.నెల్లూరు,కందుకూరు,బుచ్చిరెడ్డిపాలెం,పట్టణాలలో గృహ నిర్మాణ ప్రగతిపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. గృహ



నిర్మాణ పనులను తేలిగ్గా తీసుకోవద్దని, గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించా రు. రాబోయే 15రోజుల్లో మంచి ప్రగతి సాధించాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వికాస్ మరమ్మత్,అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ విద్యాధరి,పలువుర మున్సిపల్ కమిషనర్లు,హౌసింగ్ ఈఈలు,డిఇలు,ఏఈలు పాల్గొన్నారు.

## విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త** గ్రామ సచివాలయాలలో సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావు హెచ్చరించారు. మండలంలోని జువ్వలదిన్నె సచివాలయాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజలకు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న తీరుతో పాటు ఆయుష్మాన్ భారత్, వైఎస్ఆర్ బీమా యోజన పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జహీర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సచివాలయంలో జనన ధృవీకరణ పత్రాలు పంపిణీ



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త** బోగోలు మండలం తాళ్ళూరు గ్రామ సచివాలయంలో వివిధ ప్రాంతాల్లో జన్మించిన చంటి బిడ్డలకు సంబంధించి జనన ధృవీకరణ పత్రాలను ఇవోపిఆర్‌డి శ్రీదేవి మంగళవారం పంపిణీ చేశారు. బిడ్డ జన్మించినప్పుడు ఆసుపత్రి నుండి తీసుకొచ్చే ధృవీకరణ పత్రం సచివాలయంలో అందిస్తే దాని ద్వారా వారు మరెక్కడా తిరగకుండా వారి ముంగిటే ధృవీకరణ పత్రాలు అందిస్తామని ఈ సేవలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు సచివాలయాన్ని తనిఖీ చేసి సిబ్బంది పనితీరు, రికార్డులు పరిశీలించారు.

## ప్రభుత్వ పాఠశాలలో చేరి కార్పొరేట్ విద్యను పొందండి



**బిట్రగుంట, జూన్ 13 ప్రభాతవార్త** విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి కార్పొరేట్ విద్యని పొందాలని విశ్వనాథరావుపేట బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్‌ఠాగూర్ పిలుపునిచ్చారు. విశ్వనాథరావుపేటలో పాఠశాల ఉపాధ్యాయులతో కలిసి మంగళవారం ప్రతి ఇంటికి వెళ్లి పిల్లలను ఉన్నత పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వారికి వివరించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టి అడ్మిషన్ల శాతం పెంచేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## బిసి బాలుర వసతి గృహానికి అద్దె భవనం కావలెను

**కావలి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ, సాధికారత అధికారి వారి కార్యాలయం ఉత్తర్వుల మేరకు కావలి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం నెం.2లో కావలి నందు 2023-24 సంవత్సరం నుండి నిర్వహించుకునేందుకు అద్దె భవనం కావాలని కావలి సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి కె.సుధాకర్ తెలిపారు. ఈ అద్దె భవనం అన్ని వసతులతో కూడి వుండాలని ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అద్దె చెల్లించబడునని తెలిపారు. ఆసక్తి కల్గిన భవన యజమానులు అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి వారి కార్యాలయం నందు మూడు రోజుల్లోగా సంప్రదించాలని కోరారు.

## శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో రక్తగ్రూపు నిర్ధారణ శిబిరం




**కావలి రూరల్, జూన్ 13 ప్రభాతవార్త** ప్రపంచ రక్తదాతల దినోత్సవాలలో భాగంగా మంగళవారం కావలి పుల్లారెడ్డినగర్‌లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో టీం సేవియర్స్ ఆధ్వర్యంలో రక్తగ్రూపు నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం విద్యార్థులకు రక్తం, రక్తంలోని గ్రూపులు, రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అల్తాఫ్, టీం సేవియర్స్ సుశాల్, మ్యనిష్, కౌశిక్, ప్రేక్ష, భార్గవ్, కీర్తి, నాగేంద్ర, కళ్యాణి, ఆకాంక్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

## నాడు-నేడుతో పాఠశాలల్లో ఊహించని అభివృద్ధి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేశారని ఇనమడుగు గ్రామ సర్పంచ్ డి. ప్రమీలమ్మ తెలిపారు. కోవూరు మండలం ఇనమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుకను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కానుకల పేరిట విద్యార్థులకు అందించిన ఈ విద్యాపరమైన వస్తువులు ఎంతో నాణ్యతగా ఉన్నాయన్నారు. ప్రధానోపాధ్యాయులు రాధారాణి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ప్రభుత్వం ఇచ్చిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు, తదితరులు ఉన్నారు.

## వారాహి యాత్ర విజయవంతం కావాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ చేపట్టే వారాహి యాత్ర విజయవంతం కావాలని కోరుతూ కోవూరు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఆంజనేయస్వామి దేవస్థానంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఎస్. పవన్‌కుమార్ మాట్లాడుతూ మా నాయకుడు చేపట్టే ఈ యాత్ర ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అనేక మార్పులు జరుగుతాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలోని ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. అది ఒక్క జనసేన పార్టీతోనే సాధ్యమవుతుందని ప్రజలు ఇప్పటికే విశ్వసించి ఉన్నారన్నారు. ఈ వారాహి యాత్ర విజయవంతం కావాలని పూజలను చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు షేక్. అల్తాఫ్, ఉపాధ్యక్షుడు టి. వెంకటేష్, జనసైనికులు ప్రదీఫ్, రఘు, దిలీప్, పవన్, తదితరులు ఉన్నారు. అంతకుముందు టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.

## యువగళం పాదయాత్ర స్వాగతానికి తరలివెళ్లిన మాలేపాటి, నేతలు



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వంలో మంగళవారం నారా లోకేష్ యువగళానికి స్వాగతం పలికేందుకు భారీ స్థాయిలో తెలుగుతమ్ముళ్లు తరలివెళ్లారు. కావలి టిడిపి కార్యాలయం వద్ద మాలేపాటి జెండా ఊపారు. 45 కార్లలో తెలుగుతమ్ముళ్లను తీసుకొని మాలేపాటి మర్రిపాడుకు వెళ్లారు. అనంతరం మాలేపాటి మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో అడుగుపెడుతున్న టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఆయన పాదం మోపడంతో ఈ జిల్లాలో రూపురేఖలు మారిపోయాయన్నారు. ఈ జిల్లాలో అన్ని సీట్లు టిడిపి కైవసం చేసుకుంటుందన్నారు. అలాగే కావలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రలో యువకులు కిక్కిరిసిపోయేలా పాదయాత్ర సాగుతుందన్న ధీమాను మాలేపాటి వ్యక్తం చేశారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా లోకేష్‌బాబుకు స్వాగతంచెప్పేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు తండోపతండాలుగా తరలిరావడం ఎంతో శుభపరిణామమన్నారు.

## నేత్రదానానికి ప్రజలు సహకరించాలి



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త** : కోవూరులోని శాంతినగర్‌కు చెందిన దువ్వూరు మస్తాన్‌రెడ్డి మంగళవారం మృతిచెందారు. ఈ మేరకు కుటుంబ సభ్యుల సలహా మేరకు సుభాష్ సేవా సంఘం అధ్యక్షుడు దేవిరెడ్డి సురేష్‌రెడ్డి చొరవతో అంధత్వ నివారణ సంస్థకు నేత్రాలు అందించేలా తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేత్రదానానికి స్వచ్ఛందంగా సహకరించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. అనంతరం అంధత్వ నివారణ సంస్థ ద్వారా ధృవీకరణ పత్రాన్ని మస్తాన్‌రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంధత్వ నివారణ సంస్థ టెక్నీషియన్ లాలేష్, తదితరులు ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం నాగవల్లి పత్రాలతో సాంప్రదాయబద్దంగా పూజా కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా చేపట్టారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, భక్తులు ఉన్నారు.

## జగనన్న విద్యాదీవెన కిట్లు పంపిణీ చేసిన ఆనం



**సంగం జూన్ 13 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం గ్రామంలో విద్యార్దులకు గ్రామ సర్పంచ్,వైసిపి నాయకులు ఆనం ప్రసాద్‌రెడ్డి విద్యార్దులకు జగనన్న విద్యాదీవెన కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పిల్లలందరికోసం జగన్‌మోహన్‌రెడ్డి మామ పాత్ర తీసుకొని వారి బాద్యత తనదని చెబుతు విద్యార్దులకు అన్ని వసతులు కల్పిస్తున్నాడని ఆయన ప్రశంసించారు. నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి, పాఠశాల ప్రారంభించన రోజే విద్యాదీవెన కిట్లు పంపిణి చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందనిఅన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వం ˊయ్య, ఉపాద్యాయురాలు రోజారమణి గ్రామస్తులు పాల్గోన్నారు.

## పోస్టల్ జిల్లా సూపరిండెంట్‌ని కలిసిన జెవివి నేతలు



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** కావలి హెడ్ పోస్టాఫీసు కార్యాలయంలో పోస్టల్ జిల్లా సూపరింటెండెంట్‌ను మంగళవారం కావలి జనవిజ్ఞాన వేదిక శాఖ(జెవివి) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జెవివి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తోట వెంకటేశ్వర్లు, గాదిరెడ్డి హర్‌నాథ్, జాన్, యం.రమణయ్య, తుమ్మల పెంచలయ్యలు మాట్లాడారు. కావలి పట్టణ కచ్చేరిమిట్ట పోస్టాఫీసు నందు బాలకృష్ణారెడ్డినగర్, వెంగళరావునగర్, ఇందిరానగర్, తుఫాన్‌నగర్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు లావాదేవీలు జరుపుకునేవారన్నారు. అయితే ఈ కచ్చేరిమిట్ట పోస్టాఫీసును కావలి హెడ్ పోస్టాఫీసులో విలీనం చేశారన్నారు. దీంతో ఈ ప్రాంతాలకు చెందిన ప్రజలు హెడ్ పోస్టాఫీసుకు రావాలంటే కష్టతరమైందన్నారు. చిన్నచిన్న పనులు చేసుకునే పేద ప్రజలు ఇంతదూరం రావాలంటే ఒకపూట పడుతుందన్నారు. అందుచేత వెంటనే కచ్చేరిమిట్టలో పోస్టాఫీసును పునఃప్రారంభించాలని కోరారు.

## ఉపాధ్యాయురాలుకి ఘన సన్మానం



**సంగం జూన్ 13 ప్రభాతవార్త** సంగం మండలం వెంగారెడ్డిపాళెం ఎంపిపి మెయిన్ స్కూల్ ఉపాధ్యాయురాలు చిలుకోటి విజయలక్ష్మిని గ్రామ సర్పంచ్ ఆనం ప్రసాద్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఆమె వెంగారెడ్డిపాళెం పాఠశాల నుండి పడిమటిపాళెం పాఠశాలకు బదలీ అయిన సందర్భంగా ఆమెను శాలువాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వెంగారెడ్డిపాళెంగ్రామంలో పది సంవత్సరాలు ఉపాధ్యాయురాలు పనిచేసి ఎంతోమంది చిన్నారులను తీర్చిదిద్దందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలన్ని కూడా ప్రవేటు పాఠశాలల కు దీటుగా ఉపాధ్యాయులు కూడా కృషి చేస్తున్నారని ఆయన ప్రశంసించారు. హెచ్ఎంఈశ్వరయ్య,ఉపాధ్యాయురాలు రోజారమణి, అంగన్‌వాడీ వర్కర్ సుగుణమ్మ, ఆయ లక్ష్మి,పిల్లల తల్లిదండ్రులు, ప్రియాంక, వాలింటరీ ప్రదీప్,విద్యార్ధిని విద్యార్దులు పాల్గోన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్‌ల ద్వారా పేదలకు వైద్య సేవలందిద్దాం



**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** నారాయణ వైద్యశాల ఆధ్వర్యంలో కావలి నియోజకవర్గంలో ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందిద్దామని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. కావలి పట్టణ వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు పాఠశాలలో మంగళవారం నారాయణ వైద్యశాల సౌజన్యంతో ఏర్పాటు చేసిన వైద్యశాల శిబిరాన్ని మాలేపాటి ప్రారంభించారు. పేద ప్రజలకు సేవ చేసేందుకు ఇటువంటి వైద్యశిబిరాలను నిర్వహించడం ఎంతైనా అభినందనీయమన్నారు. నారాయణ వైద్యశాల డాక్టర్లు భరత్, సాయిచరణ్, సౌమ్య, మహేష్, హర్షవర్ధన్, స్టాఫ్ నర్సు మేరి, సుజాతలతో మాలేపాటి ముచ్చటించారు. వారిని అభినందించారు. పాఠశాలలోని విద్యార్థులందరికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్ మన్నవ రవిచంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్ శానం హరి, పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు గొల్లా అమరజ్యోతి, సీనియర్ నాయకులు ఉప్పాల వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికి గృహనిర్మాణాలు



**వరికుంటపాడు, జూన్13, ప్రభాతవార్త**ః జగనన్న గృహసంకల్పంలో భాగంగ అర్హులైన ప్రతివక్కరికి గాహాలు నిర్మించనున్నట్లు హౌసింగ్ డి.ఇ రామకృష్ణ తెలిపారు. మంగళవారం వరికుంటపాడు పంచాయతీలో సర్పంచ్ కొండిపోగు దిలీప్‌కుమార్ ఆద్వర్యంలో కనియంపాడు, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో వున్నటువంటి లేఅవు ట్లను డి.ఇ పరిశీలించాడు. లబ్దిదారులతో సమావేశమయ్యారు. మండలానికి 1170నూతన గృహాలు మంజూ రయ్యాయని విటిని త్వరలో పూర్తిచేయనున్నట్లు తెలిపాడు. అనంతరం ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు, ఇంజనీరింగ్ అసిసెంట్లతో సమావేశమయ్యారు. ఈకార్యక్రమంలో ఎ.ఇ ఎఫ్రాయిం, వర్కిన్‌స్పెక్టర్ నాయబ్‌రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలు పరిష్కారానికి కృషి



**వరికుంటపాడు. జూన్13, ప్రభాతవార్త**ః రైతులు రెవెన్యూపరంగ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసిల్‌దార్ అబ్దుల్ హమీద్ అన్నరు. మంగళవారం వరికుంటపాడు పంచాయతీలోని భాస్కరాపురం రెవెన్యూపరిధిలో వున్న జంగంరెడ్డిపల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు ను నిర్వహించి ప్రజలనుంచి అర్జీలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో వి.ఆర్.ఒ శేషారెడ్డి, వి.ఆర్.ఎలు మల్లికార్జున, బానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక టాక్టర్ పట్టివేత




**వరికుంటపాడు, జూన్13, ప్రభాతవార్త**ః తూర్పు బోయమడుగుల గ్రామంలోని పిల్లాపేరు వాగునుండి అక్రమంగ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను కలిగిరి సెబ్ అధికారులు పట్టుకున్నారు. ఈపిల్లాపేరు వాగు నుండి ఇసుకతరలి వెళుతుందన్న సమాచారంతో సెబ్ ఎస్.ఐ అసోక్‌కుమార్ ట్రాక్టర్‌ను పట్టుకొని పదివేల రూపాయల జరిమాన విధించారు. ఎవరైన అక్రమంగ తరలిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు.

## పచ్చిరొట్ట విత్తనాలు పంపిణి



వరికుంటపాడు, జూన్13, ప్రభాతవార్తః50శాతం సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలైన జనుములు, జీలగలు, పిల్లిపెసర్లు అందజేస్తున్నట్లు వి.ఎ.ఎ కనసాని వెంకటేశ్వర్లు తెలిపారు. అవసరమైన రైతులు తిమ్మారెడ్డి రైతుబరోసా కేంద్రంవద్ద ఆదార్‌కార్డు జెరాక్సు పొలంపాస్ పుస్తకం జెరాక్సు తీసుకొని వచ్చి విత్తనాలు పొందవచ్చున్నారు.










## ఇంటర్ ఫలితాల్లో శ్రీ సాయి కోఆపరేటివ్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** ఈ రోజు విడుదలైన ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షా ఫలితాల్లో కావలి కోఆపరేటివ్ కళాశాల విద్యార్థులు ప్రతిభను చాటి చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. జూనియర్ ఇంటర్‌లో తమ కళాశాల విద్యార్థి యం.మణికంఠ ఎంపిసిలో 463/470 మార్కులు సాధించి కళాశాల ప్రధమ స్థానంలో నిలిచాడన్నారు. అలాగే ఎ. విశాలక్ష్మి 462, వి.నవ్య 462, వై.జాహ్నవి 460 మార్కులు సాధించారన్నారు. 400 కంటే అధిక మార్కులు 20 మంది దక్కించుకున్నారన్నారు. కళాశాల ఉత్తీర్ణత శాతం 80గా నమోదైందన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## అంగన్‌వాడీల చిన్నారుల డేట్ఆఫ్‌బర్త్ సర్టిఫికేట్ల అందజేత



**జలదంకి, జూన్13, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు పుట్టినరోజు దృవీకరణ పత్రాలను ఎం.పి.డి.ఒ శ్రీధర్ మంగళవారం అందజేశా రు. స్తానికఎస్.సి.హెచ్,ఎస్.టి కేంద్రాలలో విద్యనభ్యసించే చిన్నారులకు మంజూరైన ఈసర్టిఫికేట్లను వారి తల్లి,దండ్రులకు ఎం.పి.డి.ఒ తనచేతుల మీదుగ పంపిణి చేశారు.ఈసందర్బంగ ఆయన మాట్లాడుతు ప్రభుత్వ అంగన్‌వాడీ సెంటర్ల ద్వార గర్బవతులు.బాలింతలు,చిన్నారులు,కిషోరబాలికలకు పౌష్టికాహారం అందజేస్తుందని అన్నారు.వై.ఎస్.ఆర్ కిట్లు,పాలు,గుడ్లు,బాలామృతం వంటివి క్రమంతప్పక సరఫరాచేస్తున్నారని కావున అందరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లు,మహిళాపోలీసు షబియ,అంగన్‌వాడీ కార్యకర్తలువిజయ,సుగుణ,పద్మ,సరితపాల్గొన్నారు.







## పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలి




**కావలి, జూన్ 13 ప్రభాతవార్త** పెంచిన కరెంటు ట్రూ అప్ చార్జీలు వెంటనే తగ్గించాలని సిపియం పార్టీ నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం విద్యుత్ శాఖ డిఇ కార్యాలయం వద్ద సిపియం పార్టీ ఆధ్వర్యంలో నిరసన నినాదాల ప్రదర్శనతో కూడిన ధర్నాను నిర్వహించారు. కార్యాలయ ఎఇటి యజ్ఞానిబాషాకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో సిపియం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూదన్‌రావు, షేక్‌మస్తాన్, టి.రత్నం,పి.హె చ్.వెంకయ్య, కె.చెన్నయ్య, మోతే సాయి తదితరులు పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలకు గండికొట్టి పలుమార్లు కరెంటు చార్జీలు పెంచారన్నారు. మోయలేని భారాన్ని ప్రజలు మోస్తున్నారన్నారు. తాను అధికారంలోకి వస్తే నవరత్నాల పాలన, ప్రజలపై భారం లేని పరిపాలన, ప్రజా సంక్షేమం కోసం మంచి పాలన అందిస్తానని చెప్పి ప్రజలను మోసం చేశాడన్నారు. రకరకాల యూజర్ చార్జీల పేరుతో ప్రజల నుండి కరెంటు చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. పెరిగిన కరెంటు బిల్లులు ప్రజలు కట్టలేక ఇబ్బందులు పడుతుంటే ట్రూఅప్ సర్దుబాటు చార్జీల పేరుతో మోయలేని భారాన్ని మోపుతున్నారన్నారు. ట్రూఆప్ సర్దుబాటు చార్జీల పేరుతో 6 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రజలపై భారం పడిందన్నారు. 2023 ఏప్రిల్ నుండి ప్రతి నెల విద్యుత్ చార్జీలు సవరించే కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. దాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. స్మార్ట్ మీటర్ల విధానాన్ని తీసుకొచ్చి ఇంకా ప్రజలపై భారం మోపే అవకాశం వుందన్నారు. ఇదేనా నవరత్నాల పాలన అని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ శక్తులకు లాభాలు చేకూర్చడంలో నిమగ్నమయ్యాయని దుయ్యబట్టారు. రానున్న రోజుల్లో తగిన సమయంలో ఈ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరికలు చేశారు. ప్రజలు పోరాటాల్లో భాగస్వామ్యం కావాలన్నారు. కరెంటు చార్జీలు తగ్గించకపోతే మరో విద్యుత్ పోరాటం జరిగే అవకాశం వుందని హెచ్చరించారు.

## యువగళం పాదయాత్రకు కాకర్ల సంఘీభావం



వింజమూరు,జూన్13ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు నెల్లూరు జిల్లా లోకి యువగళం పాదయాత్ర అడుగిడిన సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కాకర్ల సురేష్ మంగళవారం వింజమూరు నుండి పెద్ద ఎత్తున యువగళం పాదయాత్రకు సంఘీభావంగా భారీ కాన్వాయితో వింజమూరు ట్రస్ట్ కార్యాలయం నుండి బయలుదేరారు. ఈసందర్భంగా కాకర్ల సురేష్ మాట్లాడుతూ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లాలో మొదలుపెట్టి మంగళవారం కడపజిల్లా బద్వేల్ మీదుగా నెల్లూరు సరిహద్దు అయిన మర్రిపాడు మండలం కదిరినాయుడుపల్లిలో అడుగుపెడుతున్న సందర్భంగా ఈ ప్రాంతం నుండి యువతతో కలసి పాదయాత్రలో పాల్గొనేందుకు బయలుదేరారు. యువగళం పాదయాత్ర 124రోజుల 1587కిలోమీటర్లు పూర్తిచేసుకొని నెల్లూరు జిల్లాలో అడుగిడుతున్నందన నియోజకవర్గంలోని యువత , పార్టీ నాయకులు , కార్యకర్తలతో లోకేష్‌కు స్వాగతం పలికారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాల దృష్ట్యా పేద ప్రజలు నిత్యావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజల్ ధరలు తగ్గాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడును చేసుకోవాలన్నారు. మరో 30రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర ఉంటుందన్నారు. లోకేష్ చేపడుతున్న పాదయాత్రయువకుల్లో ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే టిడిపి 2024లో ఎన్నికల్లో అధికారంలోకి రావాలన్నారు. ఈకార్యక్రమంలో కాకర్ల వెంకట్, కొండాపురంమాజీ జడ్పీటిసి సభ్యులు దామా వెంకటేష్, పలు పంచాయతీల సర్పంచ్‌లు, నాయకులు , యువకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదరణ కేంద్రానికి వితరణ

**బిట్రగుంట, జూన్13, ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటి ఆద్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రానికి కాంద్రయువనేస్తం వ్యవస్తాపక అధ్యక్షుడు కాంద్ర సతీష్‌నాయుడు దాతృత్వంతో 15వేల రూపాయల విలువచేసే నిత్యావసర వస్తువుల్ని కావలి లోక్‌అదాలత్ కమిటి సభ్యులు మాలకొండారెడ్డి చేతులమీదుగ మంగళవారం పంపిణీచేశారు.ఈసందర్బంగ మాలకొండారెడ్డి మాట్లాడుతు సతీష్‌నాయుడు అనాదలకు అభాగ్యులకు తనవంతు సాయాన్ని అందించడం అభినందనీయమన్నారు.ఆదరణకేంద్ర డైరెక్టర్ కె.సింహాద్రిరావు మాట్లాడుతు గత రెండు సంవత్సరాలనుండి ప్రతినెల ఆదరణ కేంద్రానికి తనవంతు సహాయం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర గిరిజన జాగృతి వేదిక ప్రదానకార్యదర్శి బాపట్ల వెంకటపతి పీట్ల ప్రత్యుష్ పాల్గొన్నారు.

## యువగళంకు తరలిన టిడిపి నేతలు



**చేజర్ల, జూన్13ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం నెల్లూరు జిల్లాలో ప్రవేశించడంతో నాగులవెలటూరు నుంచి టిడిపి సీనియర్ నాయకులు వేలూరు కేశవచౌదరి ఆధ్వర్యంలో తరలి వెళ్ళారు. లోకేష్ కు ఘనంగా స్వాగతం పలకాలని తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు. చిత్తలూరుకు చెందిన మోదేపల్లి నవకృష్ణచౌదరి, మోదేపల్లి పెంచలనాయుడుల ఆధ్వర్యంలోను నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళారు. వెంకటగిరి శాసనసభ్యులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో వీరు తరలి వెళ్ళినట్లు సమాచారం. లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులు, కార్యకర్తలు హాజరై మద్ధతు తెలపాలని కేశవ చౌదరి పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి చిత్తలూరు, నాగులవెలటూరు నుంచి తెలుగుదేశంపార్టీ నాయకులు తరలివెళ్ళారు.

## ఊటుకాలువ పనులు ప్రారంభం



**చేజర్ల, జూన్13ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చేజర్ల గ్రామస్తులకు గత నాలుగేళ్ళుగా పంటలు పండించుకునే పరిస్థితి లేకపోవడంతో బోడిపాడు మాజీ సర్పంచ్ బోయిళ్ళ మాలకొండారెడ్డి సహకారంతో ఊటుకాలువ పనులను మంగళవారం వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. చెరువు నుంచి వచ్చే ఊటు నీటివలన పంటలు పండక గత నాలుగు సంవత్సరాలుగా చేజర్ల, బోడిపాడు, తిమ్మాయపాళెం, మడపల్లి గ్రామాల రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఇటీవల ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళారు. పనుల ప్రారంభానికి త్వరలో చర్యలు చేపడతామన్నారు. అయితే పనులు మంజూరయ్యేలోగా వర్షాలు పడితే పనులు సక్రమంగా సాగవని బోడిపాడు మాజీ సర్పంచ్ , వైకాపా నాయకులు బోయిళ్ళ మాలకొండారెడ్డి తన సొంత నిధులతో పనులు చేయించేందుకు ముందుకు వచ్చారు. దీంతో ఈ నాలుగు గ్రామాల్లో సుమారు 400ఎకరాలకు పైగా సాగులోకి రానుంది. పొలాలన్ని జమ్ముతో నిండిఉన్నాయి. కొండారెడ్డి పనులు చేసేందుకు ముందుకు రావడంతో ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేసి కొండారెడ్డికి, తూమాటి విజయభాస్కర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. చేజర్ల ఉపసర్పంచ్ ఉడతా పుల్లయ్య, మండల కోఆప్షన్ మెంబర్ బషీర్, సచివాలయ కన్వీనర్ పఠాన్ రసూల్‌ఖాన్, వైసిపి నాయకులు ఆనందరెడ్డి ,మహబూబ్ హుసేన్, వీరాస్వామి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మెట్టుకూరితో జెడ్పీటీసీ భేటి

**వరికుంటపాడు, జూన్13, ప్రభాతవార్త:** రాష్ట్ర పోలీస్‌హౌసింగ్‌బోర్డు కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవిరెడ్డితో వరికుంటపాడు జట్.పి.టి.సి సభ్యుడు రావెళ్ళ నాగేంద్ర వై.సి.పినేతలు మర్యాదపూర్వకంగ భేటి అయ్యారు.ఈసందర్భంగ మెట్టుకూరిని శాలువాలతో ఘనంగ సన్మానించారు.అనంతరం ఉదయగిరి నియోజకవర్గ రాజకీయ సమీకరణాలపై సుదీర్ఘంగ చర్చించారు.ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తనను నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గ ప్రకటించే అవకాశం వుందని కాబట్టి నేతలందరు సమన్వయంతో పనిచేసి పార్టీ గెలుపుకోసం కృషిచేయాలని చిరంజీవిరెడ్డి సూచించారు.రావెళ్ళ నాగేంద్ర మాట్లాడుతు పార్టీ సిద్ధాంతాల కనుగుణంగ పార్టీ గెలుపుకోసం కృషిచేస్తానని హామీయిచ్చారు.ఈనంతరం ఇరువురు కలసి నర్రవాడ వెంగమాంబ తల్లిని దర్శించుకొని ప్రత్యేకపూజలు నిర్వహించారు.ఈకార్యక్రమంలో మండల వై.స్ ఎం.పి.పి దేవనబోయిన మధు,బూత్‌కమిటి అధ్యక్షులు మానం మస్తానయ్య,సొసైటి డైరెక్టర్ నాగిరెడ్డి,నేతలు తోడెందుల నరసింహారావు,రాయిళ్ళ మధు,పాలకొల్లు తిరుపతిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## వలంటీర్ల సేవలు నిరుపమానం



**కోవూరు, జూన్ 13 ప్రభాతవార్త :** మహమ్మారి కరోనా సమయంలో వలంటీర్లు చేసిన సేవలు కొనియాడదగినవని , ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన వారికి చేరవేయడంలో వారు పోషిస్తున్న పాత్ర నిరుపమానమని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కోవూరులోని కొత్తూరు రోడ్డు, సిరిచాపల పాలెం, రామాలయం వీధి ప్రాంతాల్లో మంగళవారం ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన 9 మంది వలంటీర్లకు నియామకపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు 1వ తేది వేకువజామునే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడమే కాకుండా 50 కుటుంబాల్లో ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉంటే అటువంటి వారికి ప్రభుత్వ పథకాలు అందించేలా చొరవ తీసుకుంటున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్లపై పెట్టిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా పార్టీలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందించేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీలత, ఎంపీపీ టి. పార్వతి,వైస్ ఎంపీపీ నరసింహులురెడ్డి, డీఎల్‌డీఏ డైరెక్టర్ కె. దినేష్‌రెడ్డి, నల్లపరెడ్డి రాహీన్‌రెడ్డి పడుగుపాడు ఉప సర్పంచ్ అహ్మద్, రాష్ట్ర బొందిలి కార్పొరేషన్ చైర్మన్ కిషోర్‌సింగ్, కో ఆప్షన్ సభ్యుడు జుబేర్ బాషా, ఎంపీడీవో శ్రీహరి, తహసీల్దార్ ఎం. పద్మజ, మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, వివిధ శాఖల ఏఈలు జగదీష్,మాధవయ్య, వెంటేశ్వర్లురెడ్డి, ట్రాన్స్‌కో డీఈ సతీష్‌బాబు, వెలుగు ఏపీఎం వెంకటస్వామి, నేతలు చిరంజీవి, కె. ప్రసాద్, అంజన్‌రావు, సుబ్బారెడ్డి, కృష్ణయ్య, సీహెచ్ ప్రసాద్, అత్తిపల్లి అనూప్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



**కలువాయి జూన్ 13 ప్రభాతవార్త** పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రబుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న గుణాత్మక విద్య విలువలతో కూడిన బోధన డిజిటల్ తరగతులు, విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నాయని తెలుగురాయపురం గ్రామ సర్పంచ్ వద్దిబోయిన రమణమ్మ తెలిపారు. మంగళవారం ఎంపిపిఎస్ (ఎస్‌సి) ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన యూనిఫాం ,బ్యాగ్,బూట్లు,నోటిపుస్తకాలు, తదితర విద్యాసామగ్రిని విద్యార్థులకు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.వి మురళీకృష్ణ, ఎస్‌ఎంసి చైర్మన్ జి.చెంచురత్నం, ఉపాధ్యాయులు,ఆర్‌వి కృష్ణారెడ్డి,డి.వినోద్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.